స్థాపితము 1926 అక్టోబర్ నెం. ఎ- 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 100 | హైదరాబాద్ | 17-4-1963 బుధవారము | 4 పేజీలు 7 నయాపైసలు

కిరసనాయిలుపై ఎగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

పెట్రోలియం కిరసనాయిలు వాడే వారికి ప్రయోజనకరము భారత ప్రభుత్వం కాబట్టి కిరసనాయిలు ఎగుమతి సుంకాన్ని కిలోలీటరుకు రూ. 55 నుండి రూ. 27 కు తగ్గించాలని నిర్ణయించినదని కేంద్ర ఆర్థిక మంత్రి త్వరలో (రెవిన్యూలోక్) యీవారం ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది. తగ్గింపు సుంకము రేట్లు 1963 ఏప్రిల్ 17వ తేదీనుండి అమలు లోకి వస్తాయని యీతగ్గింపువల్ల ఖజానాకు సాలుకు దాదాపు 11 కోట్ల రూ. ల ఆదాయము తగ్గుతుందనికూడా ఆ పత్రికా ప్రకటనలో ఉంది.

రూ. లక్ష విలువగల బంగారం పట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 16

సెంట్రల్ ఎక్సైజు శాఖయొక్క సిబ్బంది తమధ్య ఎంత రూపాయల విలువగల ప్రకటింపబడకుండా ఉన్నట్టి బంగారాన్ని నగరములో స్వాధీనము చేసుకున్నారు.

సికింద్రాబాద్‌లో ఆరడజను వెండి, బంగారు దుకాణాలు మరియు ఈ వ్యాపారస్తుల ఇండ్లు సోదా చేయబడినవి హైదరాబాదులో గూడా చాలామంది వెండి, బంగారు వ్యాపారస్తుల ఇండ్లు సోదా చేయబడినవి.

తమధ్య కామారెడ్డిలో గూడా బంగారానికై సోదాలు జరిగినవి.

రు. 16 కోట్ల మేరకు కొత్తపన్నులలో మినహాయింపులు

హిందీ వ్యాప్తికన్న జాతీయ సమైక్యత ముఖ్యం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ విపులీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

హిందీ భాష అధికార భాష కావడానికి అవసరమయ్యే పూర్తి ప్రోత్సాహము ఇవ్వవలసి ఉన్నప్పటికీ అంతకన్న ముఖ్యమైనది జాతీయసమైక్యత కనుక హిందీకి యిచ్చే ప్రోత్సాహంతో జాతీయసమైక్యత దెబ్బతినే పరిస్థితి ఏర్పడకుండా జాగ్రత్తపడాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీసమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రస్తుతం లోకసభలో ప్రవేశపెట్టబడిఉన్న ఇంగ్లీషులిల్లుపై కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో 75 నిముషాల చర్చసాగింది. ఏప్రిల్ 19న పార్టీ జనరల్ బాడీసమావేశంలో చర్చ కొనసాగుతుంది. తదనంతరం సభ్యులు తమ అభిప్రాయాలను యథేచ్ఛగా వెల్లడించవచ్చునని ఏప్రిల్ 23న బిల్లు లోకసభలో చర్చకువచ్చినప్పుడుమాత్రం విప్ ఉంటుందని పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

పార్లమెంటావ్యవహారాలపై కేంద్ర పార్టీ సమావేశానికి కేంద్రహోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి, డిప్యూటీ మంత్రిణి శ్రీమతి మరకతం చంద్రశేఖరన్‌లు హాజరైనారు. చర్చలో శ్రీయుతులు మహావీర్ త్యాగి, రవీంద్ర వర్మ, గురుముఖసింగ్ ముసాఫిర్, భక్తదర్శన్, రఘువీర సింగ్‌లు పాల్గొన్నారు.

దేవనాగరి లిపిలో గల హిందీయే అధికారభాష అవుతుందని బిల్లులో స్పష్టపరుపబడాలని శ్రీ త్యాగి కోరారు. పదేళ్ళతర్వాత హిందీ అధికార భాషాస్థాయికి అనుగుణంగా తయారయిందా లేదాఅని పరిశీలించే కమిటీ నివేదికపై నిర్ణయాలు గయికొనేముందు రాష్ట్రపతి ఆ నివేదికను రాష్ట్రాల అభిప్రాయాలకు పంపాలని శ్రీ రవీంద్రవర్మ సూచించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ చర్చలో పాల్గొంటూ దక్షిణాది వారి మనస్సుల్లో ఉత్తరాదివారు తమపైహిందీ భాషను రుద్దుతున్నారన్న భావము ఏర్పడ్డము రాకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. ఇది అవసరభాషా దేశం. ఏ విషయంలోనయినా అందోళనాత్మకదృష్టి ప్రదర్శించరాదు- భాషా విషయములో ఆదృష్టి దేశవ్యాప్తి దేశమంతా హిందీ - హిందీయేతర భాగాలుగా విభజింపబడినట్లవుతుంది. ఇందువల్ల హిందీ అభివృద్ధికే ఆటంకం ఏర్పడుతుంది. దేశంలో విభేదాలు సృష్టించడంద్వారా హిందీ అభివృద్ధి కాజాలదు అని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు. హిందీని వెంటనే అధికార భాషగా ప్రవేశపెట్టేట్లయితే దక్షిణ దేశంవారికి ఉద్యోగ వ్యవహారాలలో అన్యాయం జరుగుతుంది. అనేకమంది సివిలియన్ అధికారుల వాంఛయన్నదృష్ట్యా కూడా యిప్పుడు హిందీకి అంతగా ప్రాధాన్యతలు. అదికాక ఇంగ్లీషు ఆఫీషియల్ భాషగా ఉంటే దాని ఆధారంతో మిగిలిన ప్రాంతీయ భాషలవలెనే హిందీ కూడా మనపన్నంలాగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

హిందీభాష అధిక సంఖ్యాకులు అర్థమయ్యేట్లు సులభ పరిస్తే ఎక్కువగా వ్యాప్తిచెందుతుందని శ్రీ నెహ్రూ అన్నారు. ఇతర ప్రాంతీయ భాషలతో హిందీకి పన్నిహిత సంబంధాలు ఉండాలన్నారు. ఇంతవరకూ హిందీ భాష ఏమైనా వ్యాప్తికి వచ్చిందంటే స్వచ్ఛంద ప్రోత్సాహంవల్లనేగాని ఒక భాషను అణచడం ద్వారా మాత్రంకాదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఇతర భాషల ప్రగతిని మాధుర్యాన్ని అవసరాన్ని గుర్తించి అందుండి విజ్ఞానాన్ని పుణికి పుచ్చుకున్నందునే బంకించంద్ర చటర్జీ, రవీంద్రనాథ టాగోర్, తదితర ప్రముఖుల రచనలు ఒకే వ్యాప్తమైనాయంటూ శ్రీ నెహ్రూ ఏ భాషగాని అనారోగ్యకర పద్ధతిని ఇతర భాషలతో పోటీపడరాదని హిందీని బలవంతాన రుద్దజూస్తున్నకొద్దీ ప్రతిఘటన ఎక్కువవుతుందని హెచ్చరించారు.

కరద్‌నుండి కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

ఇగత్‌పురి నియోజకవర్గం నుండి వి. ఎస్. పి. అభ్యర్థి విజయం

బొంబాయి, ఏప్రిల్ 16

శ్రీ వై- బి- చ్యవన్ భారత రక్షణమంత్రిగా నియమింపబడినందున మహారాష్ట్ర శాసనసభలో యేర్పడిన కరద్ నియోజకవర్గపు ఖాళీకి జరిగిన ఉపఎన్నిక యందు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి- డి- పాటిల్ విజయం పొందారు- శ్రీ పాటిల్‌కు ప్రత్యర్థి పై 22వేల ఓట్లు మెజార్టీ లభించింది. రంగములో ఇద్దరే పోటీచేసి ఉన్నారు.

శ్రీ చ్యవన్ గతఎన్నికలలో గెలిచి నప్పుడు మరియగ్గురు ప్రత్యర్థులు ఉన్నారు- శ్రీ చ్యవన్‌కు 25 వేల ఓట్ల మెజార్టీవచ్చింది.

ఇగత్‌పురి నియోజక వర్గములో జరిగిన ఉపయెన్నికయందు కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి పి- యస్- పి- అభ్యర్థి శ్రీ శంకరభావును ఓడించి ఎన్నికయ్యారు- గత యెన్నికలలో ఈ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి గెలిచి ఉన్నాడు కాని ఎన్నికల ట్రిబ్యునల్ ఆ యెన్నిక చెల్లనేరదని తీర్పునము చేసినందున ఉపయెన్నిక అవసరమయి నది.

3వ ప్రణాళికలో 55 పాడి పరిశ్రమ స్కీములు

త్వరలో 29 కేంద్రాల స్థాపనకు చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

మూడవ ప్రణాళికలో చేర్చబడిన 55 పాడిపరిశ్రమ స్కీములలో ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాలలో 26 చేపట్ట బడినవి.

భక్తదర్శన్ చేసిన ప్రశ్నకు వ్రాత మూలకముగా సమాధానమిస్తూ ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి ఎ- ఎం- థామస్ మిగతా పాడి పరిశ్రమ స్కీముల చేపట్టడానికి తగు చర్యలుతీసుకోబడుతున్నదని తెలిపా -

ఆనంద్, మెహసానా, రాజకోట్, విజయవాడలలో 1963-64 సంవత్సరములో పాలపొడి తయారుచేసే కర్మాగారాలు ఏర్పరచబడుతవని పార్లమెంటరీ కార్యదర్శి అన్నాసాహెబ్ షిండే ఆర్. కారువాకు తెలిపారు. అలీగర్, జాన్సీ, జునాగఢ్‌లలో మూడు పాలమీగడ తయారీ కేంద్రాలు ఏర్పరచబడుతవి. గుజరాతులో ఎనమిది, ఉత్తరప్రదేశ్‌లో ఒకటి, విజాగపట్నంలో మూడు, విజయవాడలో రెండు పశు సంవర్ధన కేంద్రాలు ఏర్పరచబడుతవి.

వ్యవసాయానికి అఖిలభారత సర్వీసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీయుత్ బాలాయిత అగర్వాల్ అఖిలభారత వ్యవసాయ సర్వీస్ ను యేర్పరచమని భారతప్రభుత్వాన్ని కోరారు.

ఇప్పుడు అడవులకు మాత్రమే అఖిలభారత సర్వీస్ ఉన్నదని అడవులతోపాటు వ్యవసాయము పశుపోషణకు కలిపి అఖిలభారత సర్వీసు ఉంటే బాగుంటుందని అభిప్రాయ పడినారు వీరు.

మానేటి రంగధాముని గ్రంథాలయం

లింగాపురం గ్రామంలో స్థాపన

కరీంనగరం, ఏప్రిల్ 16

కరీంనగరం జిల్లా. లింగాపురం గ్రామంలో 12వ తేదీన జిల్లా లోకల్ బైజ్రికి అధారిత అధ్యక్షులును. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సహాయ కార్యదర్శియును అగు శ్రీ వి. వెంకటరామారావు అధ్యక్షత గ్రామ ప్రముఖుల సమావేశము జరిగింది. మానేటి రంగధాముని గ్రంథాలయమును స్థాపించుకున్నారు అప్పటి కప్పుడే రు. 16/- ల విరాళములు పోగు అయినవి.

ఈ దిగువ విధముగ గ్రంథాలయ కమిటీ ఎన్నుకోబడెను.

అధ్యక్షులు, పి. గోపాల్ రావు ఉపాధ్యక్షులు, పి. రంగరావు, కార్యదర్శి, పి. ముత్యంరావు, సంయుక్త కార్యదర్శి, పి- హనుమంతరావు, సహాయ కార్యదర్శి, ఎ. వెంకటయ్య సభ్యులు. పి. సుందర్ రావు, పి. వెంకటేశ్వరరావు, పి. బాపురావు, పి. జగన్నాథరావు, పి. రాంచందర్ రావు, పి- నర్సింగరావు, పి- అగనురావు, టి. చంద్రయ్య, బి. బలయ్య అడ్డపీరయ్య-

కెనడాలో పియర్సన్ ప్రభుత్వం

శుక్రవారంనాడు ఏర్పడే అవకాశం

ఒట్టావా, ఏప్రిల్ 16

కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయము పొందిన లిబరల్ పార్టీ నాయకుడు పియర్ సన్ తన మంత్రి మండలి సభ్యుల పేర్లను సెలక్టుచేసుకున్నానని, శుక్రవారమునాడు క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పరుస్తున్నానని చెప్పాడు.

నేడు తనను ప్రస్తుత ప్రధాని డిఫెన్‌బేకరీతో కలసి అరగంటపేపు సంప్రదించారు.

కిరసనాయిలుపై ఎగుమతి సుంకం తగ్గింపు; అధిక లాభాల పన్నులో తగ్గింపు

నిర్బంధ డిపాజిటు పథకంలో గూడా కొన్ని మినహాయింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

మేలిరకము మరియు సాధారకము కిరసనాయిలు మీద ఎగుమతి పన్ను తగ్గింపుద్వారా రూ. 1 కోట్లు, అధిక లాభాల పన్నులో తగ్గింపు ద్వారా రూ. 1 కోట్ల పన్ను మినహాయింపుల ఇస్తున్నటుల నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రకటించారు.

ఆర్థికమంత్రి ప్రకటించినపన్ను మినహాయింపులు మొత్తము రూ.16 కోట్ల మేరకు ఉంటాయి. రేపటినుండి సాధారణ కిరసనాయిలు సీసాధరలో నాలుగు పైసలు మేలిరకము కిరసనాయిలు సీసాధరలో రెండు నయాపైసలు తగ్గింపు సాధ్యము కాగలదు.

నిర్బంధ డిపాజిటు స్కీము గూర్చి ఆర్థికమంత్రి కొన్నివ్యత్యాసమైన మినహాయింపుల ప్రకటించారు.

ఆదాయపు పన్ను తగిలేవారికి పంపించి సంతవరకు నిర్బంధ డిపాజిటు స్కీములో ఎట్టి మినహాయింపులు చేయదానికి ఆర్థిక మంత్రి ఎట్టి మినహాయింపుల ఇవ్వ అంగీకరించలేదు. నిర్బంధ డిపాజిటు స్కీము వర్తించే మిగతా బాంకులు యిచ్చిన మినహాయింపులవల్ల పూర్వం అంచనా వేసినటుల ఈ స్కీము క్రింద రు. 75 కోట్లు పోగయ్యే బదులు రు. 60 కోట్లు పోగవుతవి- అనగా రు. 15 కోట్ల మేరకు మినహాయింపు యివ్వ వలిసిరన్నమాట. ఈ స్కీం క్రింద రాష్ట్రప్రభుత్వాలు భూమిపిస్తు చెల్లించే వారినుండి చేసే వసూళ్ళు ఆ రాష్ట్ర ప్రభుత్వాల వద్దచేరుతాయి. మిగతా వారివద్ద చేసేవసూళ్లు మాత్రం కేంద్రానికి జమకట్టబడుతవి. అందువల్ల రాష్ట్రాలకు తక్కిన ముందు రు- 15 కోట్లు లభించగా కేంద్రానికి లభించే వాటా రు- 25 కోట్లు ఉంటుంది-

అధిక లాభాలపన్నుగూర్చి ఈపన్ను క్రింది వస్తువులాభాలమీద పరిశీలనం మేరకు ఏ ఇతర పన్నుపైనా కట్టడా విధించకుండా మినహాయింపు కోరాదని ఆర్థికమంత్రి అనుమతిస్తామన్నారు. ఇట్టి మినహాయింపువల్ల పాడకాలీల దెల్లుచునకు క్రొత్త అభివృద్ధి పనుల పాల్గొనించడానికి ఆయా సంస్థలకు ద్రవ్యము ఈ విధముగా సమకూరుతుంది. ఇట్టి మినహాయింపు కేవలపన్నులకు మాత్రమే ఇవ్వబడుతుందని ఆర్థికమంత్రి స్పష్టము చేశారు. ధర్మార్థమై ఇచ్చే విరాళాలు జాతీయరక్షణ నిధికి ఇచ్చేవిరాళాలు మరికొన్నిపరిస్థితి పనులకై క్రొత్త పారిశ్రామిక సంస్థలు మరియు వోల్టళ్ళ ఆదాయాలకు అధిక లాభాల పన్నునుండి మినహాయింపు ఉంటుంది. చిన్న కంపెనీలకు గూడా ఈపన్నునుండి ఆర్థిక మంత్రి కొన్నిమినహాయింపుల ప్రకటించారు. వృత్తిసంస్థల విషయమై పర్ క్యాపిటి తగ్గించారు.

ఆర్థికమంత్రి తక్కు ప్రతిపాదనల మేరకు ఫయినాన్స్ అధిక లాభాల నిర్బంధ డిపాజిటు స్కీముల బిల్లులకు సవరణ బిల్లుల ప్రతిపాదిస్తారు.

అక్కడ ఉత్పత్తి హెచ్చింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఒరిస్సాలలో లోకల్ ఉత్పత్తిని హెచ్చించడానికి ప్రభుత్వము ఒక స్కీమును అమలుపరచ గలదని కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడు లోకసభలో తెలిపారు.

రక్షణ కృషికి కాశ్మీరు ప్రజల దోహదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

జమ్మూ - కాశ్మీరు రాష్ట్రములో గత మార్చి మూడవ వారంవరకూ జాతీయ రక్షణ నిధికి వెండి, బంగారం విరాళాలతోడు సుమారు 80 లక్షల రూ.ల నగదు వసూలయింది.

జమ్మూ-కాశ్మీరు రాష్ట్ర ప్రధాన మంత్రి, శ్రీ గులామ్ మహమ్మద్ యామధ్య కేంద్ర ఆర్థికమంత్రి, శ్రీ మొరార్జీ దేశాయికి 80 లక్షల రూ.ల చెక్కూ, 190 వేల గ్రాముల బంగారం, 668 వేల గ్రాముల వెండి, 168 కానులూ, 5 అరకానులూ జాతీయ రక్షణ నిధికి తమ రాష్ట్ర విరాళంగా అందజేశారు.

ఈ రాష్ట్ర ప్రజలు నగదు విరాళాలతోడు, బంగారాన్ని, బంగారు నగలనూ, దువ్వట్లు, దుస్తులూ, పుస్తకాలూ, రేడియో సెట్లనూ రక్షణ నిధికి సమర్పించారు. రైతులు ధాన్యదానం చేశారు. కొందరు తేనెయిచ్చారు- ప్రభుత్వోద్యోగులు స్వచ్ఛందంగా యీనిధికి పూర్తి వేతనం విరాళమిచ్చారు- చాలామంది ఫ్యాక్టరీ కార్మికులు యీ అత్యవసర పరిస్థితిలో పని వేళలను మించి పొదుపుశాలము పనిచేయ ముందుకు వచ్చారు.

జమ్మూ కాశ్మీరు ప్రభుత్వంకూడా రాష్ట్ర ఖజానాలో నుంచి 18 వేల తులాల బంగారం, 48 వేల తులాల వెండి విరాళమిచ్చింది. సర్దార్-ఇందియాసింగ్, డాక్టర్ కరణ్ సింగ్ స్వయంగా రెండు లక్షల రూ.ల చొప్పున విరాళమిచ్చారు.

30 వేల మంది హోమ్‌గార్డులను తర్ఫీదుచేయాలని యీ రాష్ట్రం తలపెట్టింది- ఇప్పుడు 6 వేలమంది హోంగార్డులకు శిక్షణ యిస్తున్నారు- 16-45 ఏళ్ళ మధ్య వయస్సుగల వృద్ధ స్త్రీయులందరూ హోమ్‌గార్డులదళం లోనూ, జాతీయ రైఫిల్ దళంలోనూ చేరవచ్చును.

ప్రమాద పరిస్థితిలో పౌరజనాళాళు తోడ్పడేందుకుగాను ఒక పౌర వైద్య దళాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో వైద్యులూ, నర్సులతో పాటు డాక్టర్లందరిని సమీకరించేశారు.

రెడ్ క్రాస్ సంఘం, రాష్ట్రఆరోగ్యశాఖ ప్రథమ చికిత్సలో శిక్షణ గల వారికి ఏర్పాట్లు చేశాయి. జవానులకు ఉన్ని దుస్తులు సప్లయిచేసేందుకుగాను ఖర్చులకు లక్షలాలు చెల్లించారు.

గ్రామీణ పనులను సమీకరించేందుకుగాను 1,80,000 మంది సభ్యులు గల గ్రామీణ స్వచ్ఛంద సేవకదళాన్ని ఏర్పాటుచేస్తున్నారు ఉత్పత్తి పెంచుటకు వ్యవసాయ విద్య, గ్రామరక్షణ యీ త్రివిధ కార్యక్రమాన్ని యీ దళం నిర్వహిస్తుంది-

కళాశాలలో జాతీయ సైనిక విద్యార్థి దళాన్ని విస్తృతం చేస్తున్నారు- ఈదళంలో మొత్తం ప్రస్తుత సంఖ్యను 6 వేలకు పెంచాలనేయత్నం. దాదాపు 14 వేలమంది యువకులు తర్ఫీదు పొందుతున్నారు- 3 వేలమంది కాశీరులు ప్రథమ చికిత్స, గృహ వైద్యాలలో శిక్షణ యివ్వబడినారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పథకము రూపొందించింది.

వివిధ విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులూ, అధ్యాపక సిబ్బందీ జాతీయ రక్షణ నిధికి 1,25,000 రూ. విచ్చారు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో స్త్రీలు కూడా రక్షణ కృషికి గణనీయంగా దోహదం చేస్తున్నారు. గృహవైద్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు- స్త్రీలు దేశభక్తి [illegible] రక్షణ నిధికి విరాళమిచ్చారు. జమ్మూలోని లేడీస్ క్లబ్బుతోసహా మహిళా సంస్థలన్నీ సైనికులకు ఉన్ని దుస్తులు తయారు చేస్తున్నారు. తమ బంగారాలను సప్లయి చేస్తున్నారు.

ఆర్ టి సి వర్క్‌షాపులో అగ్ని ప్రమాదం

రు. లక్షవరకు ఆస్తి నష్టం

హైదరాబాద్, ఏప్రిల్ 13

అమీర్‌పేట్‌లోని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వర్క్ షాపులో సంభవించిన అగ్నిప్రమాదంలో రు. లక్షవరకు ఆస్తి నష్టం సంభవించినదని తెలియవచ్చింది. ఈ సమాచారాన్ని నిర్ధారించేందుకు భారత వైమానిక దళ వైమానికులు రెండు గత రాత్రి విశాఖపట్నంనుండి బయలుదేరాయి ఒక ఐ. ఎ. ఎఫ్. విమానంగూడా ఈ పరిశీలనలో తోడ్పడుటకు నియోగింపబడినది. వైమానికులు ప్రయాణించిన వైమానిక విమానం ఉన్నదని తెలుసుకోలేక తెలియరాగా ఈ వార్త పరిశీలనకు స్పష్టమైంది ఇది వ్యాపారవైమానికి గోదావరి ముఖద్వారంవద్దకు ఎందుకు వచ్చిందో ఇదిక్కడికి వెళ్ళుతున్నదో తెలియరాలేదు.

ఇండియా తుంటరిగా వ్యవహరిస్తున్నదట

చైనాఅసలు యుద్ధంచేసేపరిస్థితిలోనే లేదని పాక్ విదేశాంగ మంత్రి భావం

కరాచి, ఏప్రిల్ 16

కాశ్మీర్ సమస్యను అవరిష్కృతంగానే ఉంచి ఇండియాకు దీర్ఘకాల ప్రాతిపదికపై పాశ్చాత్య రాజ్యాలు సైనిక సహాయం కొనసాగిస్తుండడమంటే అంగ్లో - అమెరికన్ మిత్ర రాజ్యాలు పాకిస్థాన్ మైత్రిని వదులుకున్నట్లే అవుతుందని పాక్ విదేశాంగ మంత్రి జుల్ఫీ. ఏ. భుట్టో గత రాత్రి అన్నాడు.

కరాచీ యూనివర్సిటి విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ భుట్టో కశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఇదివరలా మంచి అవకాశం అనీ ఈ అవకాశాన్ని గురించి ఇండియాకు నచ్చజెప్పడంలో పాశ్చాత్య రాజ్యాలువిఫలమైతే చాలా నష్టమేనని పేర్కొన్నాడు.

చైనాతోఇండియా మైత్రినిగురించి గానీ కశ్మీర్ సమస్యనుగురించిగానీ భారతదేశ దృక్పథాన్ని అవగాహన చేసుకోడంలో అనవసరచడములో పాల్గొనరాజ్యాలు ఇండియాపట్ల ఎక్కువఆశలతో కనబరిచాయనిభుట్టో అన్నాడు. బ్రిటన్, అమెరికాలు భారతదేశానికి అంతర్జాతీయ పరిస్థితిలో సాయపడుతున్నాయి. అయితే కాశ్మీర్ సమస్యను పరిష్కరించకుండానే ఇండియా దీర్ఘకాల సహాయం పొందాలని ప్రయత్నిస్తున్నది. ఇండియా తుంటరి పిల్లవాడివలె ప్రవర్తించకూడదని తుండలించడం ఇప్పుడవసరమని భుట్టో భావించాడు.

చైనా అసలే తన ప్రజల ఆర్థిక అభివృద్ధి కొందిన వ్యవహారాలతో గడుపుతున్నది. అటువంటి చైనా పక్కనున్న భారత దేశముతో యుద్ధానికి దిగుతుందా అని భుట్టో ప్రశ్నించాడు. ఒకవేళ సిద్ధాంతపరమైన వ్యత్యాసమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవిస్తరణ ధోరణితో ప్రవర్తిస్తున్నదనుకున్నప్పటికి అసామ్రాజ్య విస్తరణ శక్తి రష్యాకు ఉన్నంతగా చైనాకు లేదని కూడా రష్యాతో ఇండియా స్నేహం పూర్వకంగానే ఉంటున్నందున భయపడవలసిన అవసరం లేదనీ భుట్టో వాదించాడు.

ఇంటి నగలాలయి హోంగార్డు దళాలు

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఇంటినగలాలై మరో రెండు హోంగార్డుదళాలనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము అనుమతించినది. సెలక్షన్ కమిటీ ఈనెల 25, 27, 29 తేదీలలో సమావేశమవుతుంది.

సైకిల్ కారు ఢీ

హైదరాబాద్, ఏప్రిల్ 16

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమీపములో నేటతెల్లవారుజామున సైకిల్‌పై వెళ్ళుతున్న ఒక కాలుడు కారుకిందికి రావడంతో తీవ్రంగా గాయపడినాడు- అతనుడు ఆస్పత్రిలో చికిత్సబడినాడు.

విశాఖపట్టణానికి సమీపంలో చైనా వాణిజ్య నౌక?

హైదరాబాద్, ఏప్రిల్ 16

విశాఖపట్టణానికి సమీపంలో దక్షిణంవైపుగోదావరినదీముఖానికి 31 మైళ్ళదూరంలో చైనా సిబ్బందిగల వ్యాపారనౌక ఒకటి భారత వ్యాపారనౌకకు కాస్త్రీనాలిందని విశాఖపట్నం నౌకాస్థానానికి తెలియవచ్చింది. ఈ సమాచారాన్ని నిర్ధారిస్తే దుకు భారత నౌకాదళ నౌకలు రెండు గత రాత్రి విశాఖపట్నంనుండి బయలుదేరాయి ఒక ఐ. ఎ. ఎఫ్. విమానంగూడా ఈ పరిశీలనలో తోడ్పడుటకు నియోగింపబడినది. చైనా సిబ్బందిగల నౌకకు చైనా పతాకం ఉన్నదని తొలుత తెలియరాగా ఈ వార్త పరిశీలనకు స్పష్టమైంది ఇది వ్యాపారనౌక అని గోదావరి ముఖద్వారంవద్దకు ఎందుకు వచ్చిందో ఇదిక్కడికి వెళ్ళుతున్నదో తెలియరాలేదు.

15న సిద్దిపేటకు కాంగ్రెసు అధ్యక్షుని రాక

హైదరాబాద్, ఏప్రిల్ 16

ఈనెల 18న అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి-సంజీవయ్య సిద్దిపేటకు వస్తున్నారు- సిద్దిపేటలో జరుగు సభకు మెదక్ జిల్లా కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు కార్యకర్తలు ఆధిక సంఖ్యలో హాజరు కానున్నారని జిల్లా అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి తెలుపుతున్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు రాజకీయ మహాసభ

ఈనెల 28న ప్రధాని నెహ్రూకి పౌరసంభోత్సవం

కలకత్తా, ఏప్రిల్ 16

పశ్చిమబెంగాల్ కాంగ్రెసు రాజకీయ మహాసభను పురస్కరించడానికి ఈనెల 28వ తేదీన ప్రధాని నెహ్రూ బంగాళాఖాతపు ఒడ్డునగల దిఘాకు రానున్నదని తెలుస్తున్నది- ఈ సభ మూడురోజులపాటు జరుగుతుంది-

ఈ జాతీయ మహాసభకు కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు- ప్రధాని నెహ్రూ ఏప్రిల్ 29న కంటాయిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

నీలకంఠం వర్తములు

బట్టల దుకాణం

రు. 100/- నుండి రు. 700/- వరకు

"విలువగల ఇవారన్ చీరెలు" ప్రత్యేక స్టాక్ వచ్చింది.

అర్థికోత్పత్తి పథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

[illegible]

సామ్యదాయిక రేడియో సెటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

[illegible]

ఫిరోజ్ కాస్త్రి జన్మదిన సంబరాలు

[illegible]

రాజధానిలో రాత్రి పాఠశాల వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 16

బహుళ అనధికారిక విద్యాభివృద్ధికై రాష్ట్రపభుత్వం కాతేదలో "న్యూ ఈవెనింగ్ హైస్కూల్" అనే పేరుతో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవము మొన్న సాయంత్రము ప్రధాన కార్యదర్శి శ్రీ నేపులరెడ్డి లాంఛనాలను (ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు) లక్ష్యతత పహాంలారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ తోడుపరపు వెంకటేశ్వరరావు పాఠశాల కార్యక్రమ నివేదికను సమర్పించారు. శ్రీ పి. వీరమనుంతరావు (పి. ఇ. ఓ.) గారి పుస్తకాలు ప్రసంగించారు.

శ్రీ రామానుజులు అధ్యక్షోపన్యాసంలో ఉపాధ్యాయులకు యోగ్యతను, విద్యార్థులకు యోగ్యతను సంపాదించుకొని మంచి ఉత్సాహమును గూర్చి ప్రసంగించారు. పాఠశాల అవసరతను గూర్చి వివరించి చెప్పుచు దానికై ప్రభుత్వమిచ్చు సహాయము నశించుచున్నారు.

విశిష్ట వేషధారణ, "మానవుడు" "అంత వేదాంత." అను రెండు నాటకములు నేటి విద్యార్థి కార్యక్రమములో ప్రదర్శింపబడినవి. బహుమతి ప్రదానము శ్రీ హరి లక్ష్మీపతిగారి. శ్రీ రామచంద్రరావు ధన్యవాదములు సమర్పించారు.

ఓరియంటేషన్ మైక్రోస్కోపు క్యాంపు

వేములవాడలో 7 రోజులపాటు నిర్వహణ

కరీంనగర్, ఏప్రిల్ 16

ఇక్కడకు 15 మైళ్ళ దూరములో ఉన్న వేములవాడలో బ్లాక్ స్థాయిలో యేర్పాటు చేయబడ్డ విశేష అంతర్గత ఓరియంటేషన్ ట్రైనింగ్ క్యాంపుకు పంచవర్ష ప్రణాళిక ప్రణాళికల ప్రొజెక్టు అధికారి శ్రీ పి-ఎస్ పి-లాపు గల మంగళవారము ప్రారంభోత్సవము జరిగింది. దీనికి సమితి అధ్యక్షులు శ్రీ వై. నారాయణ అధ్యక్షత వహించారు. ఈ శిక్షణలో 9 మంది పాఠశాలల నిర్వహకులకు 7 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడినది. శిక్షణ ప్రణాళికలు తయారుచేయుట అధ్యక్షత వహించారు. ఈ శిక్షణలో 9 మంది పాఠశాలల నిర్వహకులకు 7 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడినది. శిక్షణ ప్రణాళికలు తయారుచేయుట అధ్యక్షత వహించారు. ఈ శిక్షణలో 9 మంది పాఠశాలల నిర్వహకులకు 7 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడినది. శిక్షణ

బాంబేమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులు గూడ

* మార్బుల్ (తెలుపు అండ్ రంగులు)
* షాబాద్‌రాళ్లు (కడప మరియు మచిలీపట్నం)
* మొజైక్ అండ్ స్లేట్ టైల్.

రంగుల కళ్ళములు
5-3-997 నిజాంషాహీరోడ్,
హైదరాబాద్.
Saba.

14వ సంయుక్త వారం
సహిత విద్యార్థి వారి:
నవజీవితోదయ
(తెలుగు)
దర్శకత్వం:
వై. రంగారావు
జా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, కాంతారావు, జానకి, గిరిజ, బాలకృష్ణ.
విజయలక్ష్మి సెకెండ్ అమిర్ పేట్ లోకల్
ఆటలు: 6.30, 9.30.
—ఎస్. ఎస్. ఎం. సి. విడుదల.

నేటి రాత్రి
ఎం. ఎస్. ఎస్.
భూకైలాస్
(ప్రత్యేక ప్రదర్శనలు)
జా: నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ
కమల్
రాడక్ షూట్, హైదరాబాద్
ఆటలు: 6.30, 9.30.

శోభకృత్ సం: చైత్ర బ: అష్టమి
రా 8.21 ఉపా 9.12
ఉ శేష 6.21 వరకు
శా శ 1.12 మొ: 2.43 వంకు
(శాలివాహన శకము : 27-1-1890)
17-4-1968 బుధవారం

"తరమ్రడు భావనల లను తరియించినత్త్వము ల ను జనవత్సల యయ్యిరువది బాల్గిం టిని దర తరమ విభాగించి చెప్పెదం దెలియంగన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

17 ఏప్రిల్ 1968

బుధవారము

సాయంకాలపు ఉన్నత పాఠశాల

—(o)—

రెండురోజులక్రిందట హైదరాబాద్ నగరంలో వి

న్యూ సైన్స్ కళాశాల ఆవరణలో 'న్యూ ఈవినింగ్ హైస్కూలు' వార్షికోత్సవము ఉత్సాహ పూరితముగా జరిగినది. ఈ పాఠశాల నిర్వహణ ఒక అద్భుతమైన ప్రయోగము గనుక ప్రత్యేకించి దీనిని గూర్చి పేర్కొనక తప్పదు. అయితే ఈ పాఠశాల ప్రయోగదశను దాటినది; నూతన సాయంత్రపు ఉన్నత పాఠశాల నిలదొక్కుకొని, సువ్యవస్థితముగా ప్రశంసనీయమైన సేవచేయుచున్నదని చెప్పుటకు సమస్త ఆధారములు కనుపించుచున్నవి. మొన్న జరిగిన పాఠశాల వార్షికోత్సవము సందర్భమున ప్రధానోపాధ్యాయులు తమ స్వాగతోపన్యాసములో చాల వివరాలను తెలిపినారు. ఈ వివరాలవలన సాయంకాలపు ఉన్నత పాఠశాల దిన దిన ప్రవర్ధమాన మగుచున్నదని స్పష్టమగుచున్నది.

నూతన విద్యా సమితి అధ్యక్షతన యీ సాయంకాలపు ఉన్నత పాఠశాల 1958వ సంవత్సరమున స్థాపించబడినది. అది ప్రత్యేకముగా శ్రామిక వర్గము వారికి, ప్రభుత్వ కార్యాలయాలలో చాల తక్కువ స్థాయిలో పనిచేయుచున్నవారికి, దుకాణాలలో పనిచేసే వారికి, వీధుల వెంబడి సరుకులను అమ్ముకొని పొట్టపోసికొనువారికి ఉద్దేశించిన పాఠశాల. ఇందులోని విద్యార్థులలో యెక్కువమంది నెలకు ముప్పది రూపాయల వరకు మాత్రమే సంపాదించెడి వారని ప్రధానోపాధ్యాయుల స్వాగతోపన్యాసమువలన స్పష్టమగుచున్నది. వెనుకబడిన వర్గాలకు చెందిన వారు, షెడ్యూల్ కులాల వారు అధిక సంఖ్యలో యీ పాఠశాలయందు విద్యను అభ్యసించుచున్నారు. ఈ పాఠశాలకుపచ్చ విద్యార్థులుగా తిరిగి జీవితమును ప్రారంభించెడి వారిలో పెక్కు మంది పదిపన్నెండు సంవత్సరాల క్రిందట పరిస్థితులు సహకరించక చదువును వదలివెట్టినవారు. 'ఇక మన జీవితము యింతే' అని నిస్పృహ చెందిన వారికి నూతన విద్యా సమితి వారి సాయంకాలపు ఉన్నత పాఠశాల పోత్సాహాన్ని కలిగించి, నూతన ఉత్సాహాన్ని, అలాగాలన్నిరేకెత్తించినదని చెప్పవచ్చును.

1958-1959 వ విద్యాసంవత్సరములో అనగా పాఠశాలను ప్రారంభించిన సంవత్సరము నందు యిందలి విద్యార్థులసంఖ్య కెబ్బదిమూడు మాత్రమే. తరువాత రెండవ సంవత్సరము యీ సంఖ్య బాదాపుగా రెట్టింపయినది. ప్రత్యేకముగా పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగి పోవుచున్నది. 1962-63వ సంవత్సరమునందు నూతన సాయంకాలపు ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఖ్య 886. విద్యార్థుల సంఖ్యతో పాటుగా ఉపాధ్యాయుల సంఖ్య గూడ హెచ్చుచుండుట సంతోషకరమైన సంగతి. ప్రస్తుతము ఉపాధ్యాయుల సంఖ్య పన్నెండు; దినమంతయును జీవిత సమరములో అలసి వచ్చెడి విద్యార్థులకు సాయంకాలపు సమయమున శ్రద్ధతో విద్యాప్రదానము చేయుచున్న ఉపాధ్యాయులను మేము అభినందించుచున్నాము, విజ్ఞాన పిపాస కలిగిన అనేకులు సాయంకాలపు ఉన్నత పాఠశాల కలిగించిన అవకాశాలను ఉత్సాహముతో సద్వినియోగపరచుకొనుచుండుట ముదావహము.

కేవలము తరగతిలో పాఠాలను చదువుకొనుట యందేగాక మనసును, మెదడును వికసింపజేసెడి సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలయందును నూతన సాయంకాలపు ఉన్నత పాఠశాల విద్యార్థులు అనాసక్తిని కలిగియున్నారు; విద్యార్థుల అనాసక్తి ఉపాధ్యాయ వర్గము వారి ప్రోత్సాహము గూడా తోడగుచున్నది. ఇటువంటి పాఠశాలలు మన దేశములో చాల తక్కువ; సాయంకాలపు పాఠశాలలు విరివిగా స్థాపించబడుట అత్యావశ్యకము. ఈ పాఠశాలకు, యీ రీతిలో నడిచెడి యితర పాఠశాలలకు ప్రభుత్వము, వదాన్యులు, వితరణ చేయగలిగిన యితర సంస్థలు వెనుకముందు లాడకుండా ఆర్థిక, హార్థిక సహకారములు నీయగలరని విశ్వసించుచున్నాము.

—

రోడ్‌రోమియోకు రూ. 50ను జరిమానా

హైదరాబాదు, ఏప్రిల్ 16

పగడ 6వ మెట్రోపాలిటన్ శ్రీరామచంద్రారెడ్డి 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని వర్ణించబడ్డలక్ష్మణ్ అనే 3 సంవత్సరాల యువకునిపై స్కూలుకు వెళ్ళే విద్యార్థిని వెంటపడి వేధించాడని పెట్టబడ్డ కేసును నిన్నవిచారించారు. లక్ష్మణ్ మొన్న రోడ్డు వెంట పోయే బాలికలను వెంటాడి వేధిస్తుండగా హిమాయత్‌నగర్ ప్రాంతానికి చెందిన పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ శేషాచలం చూచి అరెస్టుచేసి వారిపై కేసు పెట్టారు. ఏ. ఎస్. ఎస్.

రవీంద్రభారతిలో "నవవర్ష" ఉత్సవాలు

హైదరాబాదు, ఏప్రిల్ 16

నవవర్ష (నూతన సంవత్సరము) ఉత్సవ సందర్భములో హైదరాబాదు వెలుగు సమితి ఆధ్వర్యమున మొన్న సాయంత్రము రవీంద్ర భారతిలో కథక్ నృత్యము, బాటక్ పదగ్రంథము మొదలయినవి నిర్వహించబడినవి. రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రాజమల్లారెడ్డి యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాగ్రామ్ కళాకారులకు 8 వ మ్యా మంత్రి పతకములు బహుమతి ప్రదానము చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. రాయ్ రెవెన్యూమంత్రికి స్వాగతము చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో జాతీయ సమైక్యత సాధించుటకయి తెలంగాణ చేస్తున్న కృషిని ప్రస్తుతించారు.

సాహితీ కళారంగాలలో తెలంగాణ కళాకారులు చేసిన సేవను ప్రస్తావించారాయన.

10 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం

3వ ప్రణాళికలో సెరవేరే అవకాశములేదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

తృతీయ పంచవర్ష ప్రణాళికలో 10 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యము ఫలించే అవకాశము లేదని కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న లోకసభలో తెలిపారు. లోకసభలో తనకాళ డిమాండ్లపై జరిగిన చర్చకు జవాబు చెబుతూ తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన మొదటి సంవత్సరములో ఉక్కు ఉత్పత్తులు 10 మిలియన్ టన్నులు కాక పోయినా 9 మిలియన్ టన్నులకు చేరగల వన్నారు. భారతదేశ ఉక్కు పరిశ్రమను గురించి ప్రస్తావించి వర్తమాన ప్రణాళిక కాలములో ఇది పూర్తి కాగలదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలుపుతూ యీ ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించే విషయంలో కొంత ఆలస్యము కాగలదనటములో సందేహమేమీ ఉండదన్నారు. ఈ పరిశ్రమ గురించి అమెరికన్ నిపుణుల బృందమువద్దనుంచి నివేదిక అందిందని అది పరిశీలించ బడుతోందని అయన చెప్పారు.

ఇన్నిరకాలలో విదాలాలతో కూడి ఉన్నప్పటికి కొత్తగా ప్రాజెక్టు అమెరికన్ సహకారముతో పబ్లిక్ రంగానికి చెందిన ప్రాజెక్టుగా నిర్మించటము జరుగుతుందన్న అభిప్రాయాన్ని కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల మంత్రి వ్యక్తము చేశారు. ఇదే విధముగా అనుగుణంగా అందరము అభిప్రాయపడ్డామన్నారాయన.

పబ్లిక్ రంగమునకు చెందిన పరిశ్రమల విస్తరణ కార్యక్రమం గురించి కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రస్తావించి అరికిన విధముగా ఖిలాయ్ ఉక్కుకర్మాగారం విస్తరణ చేయ జరుగుతుందని అయితే దుర్గాపూర్ లోని ఉక్కు పరిశ్రమల విస్తరణ కార్యక్రమము అనుకున్న విధముగా జరగలేదన్నారు.

ఉక్కు పరిశ్రమలో మిశ్రమ ఆర్థిక విధానము అమలు వల్ల మంచి ఫలితాలు అందినట్లయ్యాయన్నారు. పబ్లిక్ రంగములో నెలకొల్పబడ్డ ఉక్కు పరిశ్రమలు ప్రైవేట్ రంగంలో నెలకొల్పబడ్డ ఉక్కు పరిశ్రమలతో పోటీపడి ఆరోగ్య వాతావరణము కల్పించే అవకాశము లేదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం స్పష్టము చేశారు.

పబ్లిక్ ప్రైవేట్ రంగాలలో యేర్పాటు చేయబడ్డ ఉక్కు పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యేవస్తువులకు ఒకే మార్కెట్ ధర నిర్ణయించ జరుగుతుందన్న హామీని ఇచ్చారాయన.

సహకార వ్యవసాయ ప్రగతి పరిశీలన

ఫోర్డ్ ఫౌండేషన్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

సహకార వ్యవసాయము ప్రగతిని పరిశీలించి అభివృద్ధి చేయుటకు ఫోర్డ్ ఫౌండేషన్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు నేడు లోకసభలో సహకారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్-డి- మిశ్రా వెల్లడించారు-

సహకార వ్యవసాయ విభాగము దక్షిణ తూర్పు ప్రాంతాలలో మరదగొడిగా పాగిందనీ గత రెండేళ్ళలో తూర్పు ప్రాంతమందు 108 సహకార వ్యవసాయ సంఘాలు, దక్షిణ ప్రాంతములో 145 సంఘాలు ఏర్పాటయ్యాయనీ శ్రీ మిశ్రా అన్నారు.

గ్రామదాన ప్రాంతాల్లో యింత వరకు 371 సహకారసంఘాలు నేర్పాటు నిమిత్తం ఏర్పరచబడినవి గత రెండు సంవత్సరాల్లో ముఖ్యంగా భూములేని రైతులతో 880 సహకార సమష్టివ్యవసాయ సంఘాలు ఏర్పాటయ్యాయనీ ఉపమంత్రి వెల్లడించారు. దండకారణ్యం విషయంలో కూడా ప్రత్యేక యోగ్యంగా మార్చబడిన భూమి సహకార పద్ధతి సంఘాలకు అభివృద్ధియనీ నిర్ణయించబడిందనీ ఆ నిర్ణయం త్వరలోనే అమలుజరుపబడుతుందని శ్రీ మిశ్రా తెలిపారు.

జాతీయ రక్షణనిధికి విరాళాలు

హైదరాబాద్, ఏప్రిల్ 16

వర్గాంత జిల్లాలో పోలీసు దళము జాతీయ రక్షణ నిధికి గాను ఫిబ్రవరి నెలలో రు. 1682/- లు. మార్చినెలలో రు. 610-61 పయా పైన విరాళ మిచ్చింది.

అనంతపల్లిలోని సుగర్ కేన్ ఇన్ స్పెక్టర్ కార్యాలయ ఉద్యోగులు మార్చినెలలో రు. 19/- విరాళము ఇచ్చారు.

విజయ వాడ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయారికారులు ఈ నెలలో రు. 50/- లు ఇచ్చారు.

కడప సూపరింటెండింగ్ ఇంజనీర్ (హైవేస్) కార్యాలయం ఈ నెలలో రు. 8/- లు ఇచ్చింది.

హైదరాబాదులోని అస్థిపంజరాస్పత్రి ఉద్యోగులు, ఆఫీషియల్ ప్రస్తుత కార్యాలయం మార్చి నెలలో రు. 6/- లు ఇచ్చింది.

లింగంపూరు. విద్యాశాఖ విభాగము నెం. 2, కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. ఆధీనంలో ఉన్న ఉద్యోగులుమార్చినెలలో రు. 165/- లు విరాళ మిచ్చారు.

కొత్తపట్లలోని ఆస్పిటలు అసిస్టెంటు కార్యాలయం ఈ నెలలో రు. 80/- లు విరాళమిచ్చింది.

కాకినాడలోని ఏ. ఏ. యస్. పి. కి చెందిన మూర్చి నెలలో 2 వ పక్షంలో రు. 181.93 లు విరాళము ఇచ్చింది.

పోచంపల్లిలో పారిశుద్ధ్య ఉద్యమం

భూదాన వార్షికోత్సవాలలో నిర్వహణ

నల్లగొండ, ఏప్రిల్ 16

పోచంపల్లిలో, భూదాన వార్షికోత్సవాలకు నల్లగొండ జిల్లా సమితి అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి యిచ్చిన పిలుపుమేరకు పారిశుద్ధ్య ఉద్యమం నిర్వహించారు. భూదాన ఉద్యమం నిర్వహణలో తొలి విరాళమిచ్చిన వారు శ్రీ వి. రామచంద్రారెడ్డి అతిథులకు స్వాగతంచెప్పి ఉత్సవాలు పోచంపల్లి గ్రామమందు పారిశుద్ధ్య ఉద్యమం నిర్వహించాలన్న నిర్ణయం తీసుకోవలసిందన్నారు.

శ్రీ జి- ఎస్- రెడ్డి తమ ప్రసంగంలో మొదట భూ విరాళమిచ్చి భూదాన ఉద్యమానికి దూకవలసిన చేసిన శ్రీ రామచంద్రారెడ్డిని అభినందించి యీ ఉద్యమ వార్షికోత్సవాలలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించాలన్న నిర్ణయం తీసుకొన్నందుకు తమ హర్షాన్ని వెల్లడించారు. పారిశుద్ధ్య ఉద్యమ కార్యక్రమం ప్రాముఖ్యాన్ని గుర్తించి శుచిత్వత సర్వదా పాటించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారాయన శ్రీ సిద్దేశ్వర్ పారిశుద్ధ్య ఉద్యమం గురించి వివరించారు. ప్రజారోగ్యశాఖ ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దామోదరదాస్, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ సి. వి. నరసింహారెడ్డి, కెనడియన్ ఇంజనీరు శ్రీ ఇటర్సన్ ప్రభృతులు పాల్గొని ప్రసంగించారు.

—

నాగర్‌కర్నూల్ జిల్లాకోర్టు ఆవరణలో గొడవ

లాకప్‌లోఉన్న ముద్దాయిని గురించి జనం దాడి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 16

నిన్న సాయంత్రం జిల్లా కోర్టు ఆవరణలో ఒక కేసు విషయమై విచారణలో ఉన్న ముద్దాయిని లాకప్‌లో ఉన్న ఒక కానిస్టేబుల్ మీద కత్తితో దాడిచేసిన సమూహాన్ని చెదరగొట్టేందుకై ఒక హెడ్ కానిస్టేబుల్ గాలిలోకి ఒకసారి తుపాకి పేల్చాడు. ఈ తాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు.

విచారణలో ఉన్న రషీద్ అనే ముద్దాయిని లాకప్‌నుండి జిల్లా మేజిస్ట్రేట్ ముందుకు తీసుకుపోతుండగా రషీద్ బంధువులు అతనికి శిక్షపడ్డానికి వీలు కల్పించేందుకు ఆ కానిస్టేబుల్ పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. కానిస్టేబుల్ అంగీకరించకపోవడంతో గొడవ పెరిగింది. హెడ్ కానిస్టేబుల్ గజేంద్రసింగ్ కూడా ఇందులో అక్కడివారు అతనికి సహకరించారని తమ అనుమానం లేదు. గజేంద్రసింగ్ ఇంతలో బైటివచ్చిన కొందరు వ్యక్తులకు లాఠీతో వెనుకనుండి రషీద్‌ను కూడా వెట్టగా అతడు కిందపడ్డాడు. అప్పుడు అక్కడ ఉన్న వందమందికి పోలీసులకు దన్నుతో దాడిచేశారు. హెడ్ కానిస్టేబుల్ కాల్పులు జరిపాడు. చివరకు జనం వెళ్ళిపోయారు.

రషీద్ జరిపులిచేయబడ్డాడు. పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. తర్వాత రషీద్‌ను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా పోలీసులు రషీద్‌ను కోర్టువారి స్టేట్ మెంటు ఇచ్చారు. అది తిరస్కరించుకోబడింది.

పంటపైరులెండి రైతుల కడగండ్లు

ఈవంతత్సరము వర్షములు అంతగా పడనందున రాయలసీమకు వెళ్ళే రైతులు వేసిన పంటలు బాగా దెబ్బతిన్నవి. అందువల్ల రైతులు యెంతో నష్టపడ్డారు. ప్రత్యేకంగా పవర్తి తాలూకా రైతుల విషయం చెప్పేదేమీ లేదు.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనావృష్టిని దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాలకు నీటిని సరఫరా చేయడానికి ప్రణాళిక తయారు చేయవలసి వుంటుంది. ఆ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడానికి ఒక

పాలెంలో శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాల

అనుబంధ కళాశాలగా ఉస్మానియా గుర్తింపు

హైదరాబాదు, ఏప్రిల్ 16

మహబూబ్‌నగర్ జిల్లా పాలెంలోని శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాలను అనుబంధ కళాశాలగా ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గుర్తింపు మంజూరుచేశారు.

ఈ నూతన కళాశాల 1968జూన్ నుండి వి యు-ని- వైద్య విభాగంతో ప్రారంభించబడుతుంది. ఈ కళాశాలలో చేరిన విద్యార్థులందరికీ పరిపూర్ణ సౌకర్యాలు భోజనసౌకర్యాలు సమకూర్చబడుతాయనీ యీ హాస్టల్ నిమిత్తము విద్యుచ్ఛక్తి నీటి సౌకర్యాలు ఏర్పాటైన ఒక భవనం నిర్మాణము పూర్తి కావస్తున్నదనీ శాలేజీ వార్డెన్ శ్రీ మల్లిఖార్జున్ బాబీ కార్యదర్శి శ్రీ మల్లిఖార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే శాలేజీ నిమిత్తం కూడా క్వార్టర్లు నిర్మాణమవుతున్నాయి.

ఒక చిన్నగ్రామంలో శాలేజీ నిర్వహణకు పూనుకోడం ఆంధ్రప్రదేశ్‌లో ఇదే ప్రథమం .——

తిరుపతిలో పశూత్పత్తి కేంద్రం

భవనాలకు వ్యవసాయమంత్రి ప్రారంభోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 16

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించడానికి కేంద్రం ఆర్థిక సహాయము చేయదలిచినట్లు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జలరామారెడ్డి వెల్లడించారు.

మొన్న ఇక్కడ పశువైద్య కళాశాల ఆవరణలో పశూత్పత్తి కేంద్రం భవనాలకు శ్రీ జలరామిరెడ్డి ప్రారంభోత్సవము జరిపారు. త్వరలోనే ఇందుకు పరిపాలనను విశ్వవిద్యాలయ పరిధిలో ప్రవేశపెట్టబడుతుందనియన ప్రస్తావించారు.

తిరుపతిలో ఆంధ్ర పశువైద్య కళాశాల

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం

తిరుపతి, ఏప్రిల్ 16

భవనాలమీద అత్యధిక మొత్తాలను వ్యయపరచడం సబబుకాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న యిక్కడ ఆంధ్ర పశువైద్యకళాశాల భవనాలను ప్రారంభిస్తూ అన్నారు. అయితే పరిశోధనా వ్యవహారాలకు పనికివచ్చే లేబరేటరీల నిమిత్తమైతే ఇతర అంశాలలో ఖర్చు తగ్గించియైనా వాటి నిర్మాణానికు ధనము కేటాయించాల్సి ఉంటుందని కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తరపాలనా వ్యయంకూడా తగ్గించాలని ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వం ఖర్చుచేస్తున్న ప్రతి పైసకూడా వేదవారినుండి వస్తున్నదనీ కాగా పరిమాణం ధనము వృథా కారాదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అంతర్జాతీయ పశువైద్య కళాశాలలో రిసెర్చి కోర్సులు ప్రారంభించాల్సిన అవసరాన్ని పత్కాడిస్తూ ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి యిందుకయి ప్రభుత్వము తగు ఆర్థిక సహాయము అందజేయడానికి పూనుకుంటుందని హామీ యిచ్చారు

రాష్ట్రపశుసంవర్ధకశాఖ డైరెక్టరు శ్రీ వి ఎం. నాయుడు స్వాగతము తెలిపారు. రాష్ట్రములో కొండపెట్టు వ్యాధిని నిర్మూలించడానికి కృషిచేసిన పశుసంవర్ధక శాఖ విజయవంతమైందని తెలిపారు.....—

నగరంలో వైశాఖ మేళా

హైదరాబాదు, ఏప్రిల్ 16

స్థానిక పంజాబీ సాంఘిక సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యాన వైశాఖమేళా ఉత్సవము మొన్నసాయంత్రం బిర్లా కాంపౌండ్‌లో నిర్వహించబడినది. ఈ సందర్భములో ఒక సమ్మేళనము జరిగింది. ప్రముఖ సినీకళాకారులు శ్రీ రాజేంద్రకుమార్ ప్రభృతులు స్థానిక కళాకారులు ఈమేళా ఉత్సవములో పాల్గొన్నారు.

అసిస్టెంట్ హార్టికల్చరిస్టు కార్యాలయం
ఫ్రూట్ రీసర్చ్ స్టేషన్, సంగారెడ్డి

వేలం ప్రకటన

1969 సం॥ మామిడితోటను సంగారెడ్డి ఫ్రూట్ రీసర్చ్ స్టేషన్‌వద్ద 20-4-1969 ఉ॥ 11-30 గం॥ వేలం వేయబడును.

800 మామిడిచెట్లు గలవు. ఉద్దేశ్యముగల పాటదార్లు ఎవ్వరైనా వంటను తనిఖీ చేసుకోవచ్చును. మరియు ఇతర వివరములకు అసిస్టెంట్ హార్టికల్చరిస్టు ఫ్రూట్ రీసర్చ్ స్టేషన్ సంగారెడ్డితో సంప్రదించవచ్చును.

ఆర్. రామ్‌చందర్
అసిస్టెంట్ హార్టికల్చరిస్టు
ఫ్రూట్ రీసర్చ్ స్టేషన్, సంగారెడ్డి

వేలం వేలం వేలం

గోషామహాల్ కుంటలో 400 చ. గ. వైశాల్యపు స్థలములో అధునాతన సౌకర్యములతో నిర్మించబడిన నూతన గృహము 21-4-69 ఉ॥ 11-0 గం. వేలం వేయబడును.

కొనదలచినవారు ఇంటిని మరియు సంబంధించిన డాక్యుమెంట్లను 20-4-69 వరకు తనిఖీ చేసుకోవచ్చును.

షా అండ్ కంపెనీ
(పబ్లిక్ ప్రాపర్టీ అక్షనీర్స్)
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్



హైదరాబాద్-ఎ

గురువారం ఏప్రిల్ 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6.40 భక్తి రంజని, 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తె-వా, 7-15 ప్రస్తుత రాంశము. 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7.30 లలిత సంగీత్, 7-45 టి. ఎస్. రాజారత్న పిళ్లై: వాదస్వరం, 8-00 అం-వా, 8-15 విజయ వాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము, కార్మికుల రేడియో గోష్ఠి, కార్మికుల విద్యా సహకారికలు చర్చ, మీ ప్రశ్నలకు జవాబులు, దేశభక్తి గీతము, 1 00 స్త్రీ లకు (ఉర్దూ), 1-30 లలిత సంగీత: వి. సరళ, బాల మురళీకృష్ణ, ఆర్. కాలపర వ్యతి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 చహల్ పహల్, ఉర్దూలో కరణ కార్యక్రమము 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 హైదరాబాదు వి వలె, 7 45 రాగం, తానం, పల్లవి, (ముదాస్ నుండి రికార్డు), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరాను సంగీతం, 8-45 పన్నాలాల్ ఘోష్, అబ్దుల్ జబ్బార్ ఖాన్, 8 55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9.15 ఉ-వా, 9 20 అఖిల భారత నాటక కార్యక్రమము దీప్ దాస్ హిందీ మాతృకః డా॥ రామ్ కుమార్ వర్మ. తెలుగు: డి. మహీధర్ 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.20 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 టి. జి. పద్మనాభన్, 1-30 హైదరాబాద్ ఎ వలె. 2-00 వాతావరణ సూచన, టి. జి. పద్మనాభన్, 2-30 ప్రసార సమాప్తి.

61.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు, ధరలు, వాతావరణం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము దేశభక్తి గీతం. ఇది మాదారి, రూపకం, 7-30 జరుగుతున్న సంఘటనలు, 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా-చైనా భూతం, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత సమయము, 6-35 ప్రసార వివరాలు, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, దేవీస్తుతి, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 వేద విశేషం, 7-30 నవరంగి డి, కదంబ కార్యక్రమం, 7-30 ఆకాశవాణి ప్రభాకర మూర్తి, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు. 8-30 తె. కర్ణాటక: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఆకాశవాణి ప్రభాకరమూర్తి 1-30 భారతదేశము: వైవిధ్యము, రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, రేడియోవ్యవసాయ గోష్ఠి, గృహనిర్మాణానికి కావలసిన పరికరాల తయారీ, వాతగారికబుర్లు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము దేశభక్తి గీతం, ఇది మాదారిరూపకం 7-30 ప్రసారము. 7-45 రాగం. తానం, పల్లవి, 8-20 రేడియో న్యూస్ రీల్, 8-40 లలిత సంగీతం, 8 55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఇండియా - చైనా భూతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం, దీప్ దాస్, హిందీ మాతృకః డా॥ రామ్‌కుమార్ వర్మ, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వాషింగ్‌టన్‌లో భారతరక్షణావసరాల చర్చలు

రక్షణ కార్యదర్శి శ్రీ భూతలింగం నాయక త్వాన బృందం రాక

వాషింగ్‌టన్, ఏప్రిల్ 16

సైనిక ఉపద్రవాన్ని తట్టుకొనేందుకై భారతదేశానికి దీర్ఘకాల, స్వల్పకాల సైనిక సహాయాన్ని పొందడానికై అమెరికా అధికారులతో చర్చల నిమిత్తము రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎస్- భూతలింగము నాయకత్వాన భారత రక్షణ వ్యవహారాల ప్రతినిధి వర్గము నిన్న వాషింగ్‌టన్ చేరింది.

ఈ బృందము ఏప్రిల్ 26 వరకూ వాషింగ్‌టన్‌లో ఉంటుంది.

పోర్చుగల్‌పై సెనెగల్ ఫిర్యాదు

గురువారంనాడు భద్రతా సంఘ సమావేశం

న్యూయార్క్, ఏప్రిల్ 16

పోర్చుగీసు విమానాలు సెనెగల్ గ్రామంమీద బాంబులు వేశాయన్న సెనెగల్ ఫిర్యాదును పరిశీలించడానికి భద్రతా సంఘం భారత కాలమానము ప్రకారం గురువారము మధ్యాహ్నం 1-30కు సమావేశమౌతుంది.

కరీంనగర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

కరీంనగర్, ఏప్రిల్ 16

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యీ నెల 7వ ఇక్కడ తీర్ అందాజ్ టాకీసులో స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. వి. చలపతిరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టరు అహ్మద్ హుస్సేన్, డాక్టరు భాస్కర్, శ్రీ రాజ్‌రెడ్డి (అడ్వొకేట్) ఉత్సవ సభలో ప్రసంగించారు.

కాంగోనుంచి భారత సైనిక దళాల పునరాగమనం

భారతీయ వార్తా చిత్రం

బొంబాయి, ఏప్రిల్ 16

ఫిల్ముడివిజన్ ఇటీవలతీసిన భారతీయ వార్తాచిత్రంలో ఆఫ్రికాలోని కాంగో నుంచి భారత సైనిక దళాలు తిరిగి వచ్చిన సన్నివేశం చిత్రీకరించబడింది. యీ చిత్రము ఏప్రిల్ 6వతేదీనుండి దేశవ్యాప్తముగా విడుదల అయింది. కాంగోలో ఏర్పడిన పరిస్థితులు, అక్కడ ఉన్నప్పుడు శాంతిభద్రతలు చెలరేగడంతో సమితి దళాలతో కలసి భారత సైనిక దళాలు నిర్వహించిన పాత్రలకు ఈ చిత్రంలో ప్రాధాన్యం కల్పించారు.

వాల్గు రోజులపాటు అధికార పర్యటనపై లూవోసీ రాజధాని వాంగ్ వత్తహ వాకు వెళ్లి విశ్రాంతిపుడు అయినకు లభించిన ఆత్మీయ స్వాగతము, ఆస్పాములో మోటో పర్వత ప్రాంతాలలో పండుగ వేడుకలు, బొంబాయిలో కేంద్ర రక్షణ సంస్థ ఏర్పాటు, తూర్పు జర్మనీలో లెప్జిగ్ నంతల శాలూకు దృశ్యాలు కూడా ఇందులో చేర్చారు. కిరాణారంగానికి సంబంధించి న్యూఢిల్లీలో జరిగిన 18వ జాతీయ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు, ముంబాయిలో జరిగిన జాతీయ వాలీ ఛాంపియన్‌షిప్ పోటీలనుంచి ఆసక్తికరమైన విషయాలు ఇందులో చూపించారు.

"పర్వతాలపై పవారా" అనే ఫిల్ముడివిజన్ డాక్యుమెంటరీ చిత్రంలో మనదేశఉత్తర పరిహద్దున ఉత్తుంగ హిమాలయ పర్వత ప్రాంతాలలో అత్యంత ప్రతికూలపరిస్థితులలో కూడా తొక్కుచేయకుండా భారత సైనిక దళాలుఎలా రాత్రింబవళ్ళు కావలాకాస్తున్నదీ చిత్రీకరించబడింది. ఈ డాక్యుమెంటరీ చిత్రము ఏప్రిల్ 6వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అయింది. ఒకవాడు శేవలను ఎవరో పర్వతారోహకులనని అనుకొన్నదల్లా ఈ వాడు రైతుసాహసాలుగల మన సైనికులు అలవోకగా ఈ పర్వతాలు వారోహించి దేశసంపాదుల పరిరక్షణకయి నిరంతరం జాగరూకులై పహరా ఇస్తున్నారు. డ్యూటీలో లేనప్పుడు మన సైనికులు పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ విశ్రాంతి తీసుకొంటున్నారు. ఈదృశ్యాలు ఇందులో చిత్రీకరించబడినాయి.

అల్‌జీరియాను గురించి ఐల్ గేరియన్ ఫిల్ము

అల్జీరియన్ స్త్రీల జాతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని చిత్రించే "అశాంతి ఉత్సవం" అనే ఒక అల్జేరియన్ డాక్యుమెంటరీ చిత్రము నిర్మించబడినది. ఇందులో అల్జీరియా ప్రజలజీవితమూ, పలువెత్తంగాదుల కిరాతత్వమూ చిత్రించి చిత్రించబడ్డాయి. స్వాతంత్ర్య సమరార్జన తరువాత అల్జీరియా ప్రజల ఆనందోత్సాహాలను చిత్రించేదృశ్యాలు చాలా వున్నాయి.

భైరవరసు హనుమంతరావు జి- సుబ్బరాయయ్యల మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 16

ప్రముఖ పత్రికా రచయిత శ్రీ భైరవరసు హనుమంతరావు ఈ నెల 13వ బొంబాయిలోని టి.టి. ఆస్పత్రిలో మృతిచెందారు. ఆయనవయసు 65 సంవత్సరాలు చాలా కాలముగా ఆయనఆస్వస్థులయివున్నారు. శ్రీహనుమంతరావుగారికి యిద్దరు కుమార్తెలు, ఇద్దరు కొమారులు కలరు. శ్రీ హనుమంతరావుగారు ప్రెస్ ఆఫ్ ఇండియాకు ఆంధ్రపత్రికకు, స్వరాజ్య పత్రికకు చీఫ్ రిపోర్టర్ గా పనిచేశారు. ఆయనకు ఆంధ్ర సాంఘిక సాంస్కృతిక సంస్థలు పెక్కింటితో సన్నిహిత సంబంధముగల్గి వున్నది.

ప్రసిద్ధ విద్వాంసులు, విమర్శకులు, పరిశోధకులు, పత్రికా రచయితలు శ్రీ గన్నవరపు సుబ్బరామయ్య యిటీవల మద్రాసులో చనిపోయారు. శ్రీ సుబ్బరామయ్య చాలకాలం భారతి సంపాదకులుగా పనిచేశారు.

సినిమా టిక్కెట్ల బ్లాక్‌మార్కెటీర్లు 24 మంది అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 16

నగర పోలీసు డిప్యూటీ కమీషనర్ (శాంతి భద్రతలాఖ) శ్రీ టి. పాన్నయ్య నాయకత్వాన ప్రత్యేక పోలీసు సిబ్బంది మొన్నరాత్రి వివిధ ప్రాంతాలలో ఆకస్మిక దాడులు జరిపి చీకటి బజారులో సినిమా టిక్కెట్లను అమ్ముతున్న 24 మందిని అరెస్టుచేసి రు.5వేల మొత్తాన్ని స్వాధీన పరచుకొన్నారు. జూదపు చట్టముక్రింద 4 కేసులు రిజిస్టరు చేయబడినవి. ఈ సందర్భములో 13 మంది అరెస్టు అయ్యారు. జూదపు వ్యాపారానికి వినియోగించ నిర్దేశించబడ్డ రూ. 471 లను వశపర్చుకోవటం జరిగింది. దొంగసారా అమ్ముతున్నారన్న ఆరోపణపై 22 మంది నిర్బంధించబడ్డారు. 41 గ్యాలనుల దొంగ సారా స్వాధీనపరచుకోబడినది.

గోలకొండ గ్రంథాలయము

హిందూమత తేజఃప్రభ

(గంధకర్త-తిరుక్కోవలూరు పెద్ద స్వాములు, శ్రీకుమార అదివరాహాచార్యులు ప్రతిష్ఠాపకము- పెద్ద స్వాములు శ్రీకుమార అదివరాహాచార్యులు సేరాఫ్ శ్రీ పిటుకూరి హనుమగ్రీవగుప్త అడ్వొకేటు. జాపట్ల (గుంటూరు జిల్లా) వేలలు 117 వెలరు. 1-50

ఈగంధము ఏకు అవాంతర విభాగములతో ఒప్పుచున్నది. హిందూమత శబ్దము వైదిక మతమునుదానికి పర్యాయపదముగా వీరు ప్రయోగించారు ప్రకటనలో కూడా "వేదైకస్వర్వేదహమేవ వేద్యః"అని కల్పించుచున్నది అర్థబాధాధవలలో గూడ చిత్తవిశాగ్యమునకే ప్రాధాన్యము కాని పూజ కాదు. కర్మజ్ఞాన భక్తులు మూడును చేరినపుడే సమగ్రత యగుచున్నది కాని కర్మశూన్యమైన జ్ఞానభక్తులు నిర్మూలములైనవి అని తెలిపియున్నారు. "యజ్ఞియావాన్ పవమానః" అని పెద్దలు చెప్పియేయున్నారు. ఇందు త్రిమతములను గురించి మన్మతములనుగురించి ప్రత్యేకముగా వివరించియున్నారు.

ముఖ్యముగాభగవద్గీతకు వ్యాఖ్యాన్ప్రాయమైనది ఈగ్రంథము. "సత్యార్థసాగర"మను గ్రంథమున 150 మతములు పేర్కొనబడినవి. భగవద్గీతకు 150 వ్యాఖ్యానములు కలవు. ఇవన్నియు "దుఃఖాత్మకతిరిత్వ లోధహితిరిత్వానంద నిస్సూర్తి రిత్యంతర్వాదివిరుద్ధవాదా" అనినీలకంఠదీక్షితులు పేర్కొన్నట్లు దృష్టిభేదములు లనుబట్టి యేర్పడినవే. కాని యుక్తి సహముకుతి పద్ధతులకు వైవిధ్యమే పరిశీలనమే పరిగ్రాహ్యమని ఈ గ్రంథము పవలోకించినవారు ఒప్పదలకు రాగలరు.

మత సంప్రదాయములను తెలిసికొనుటకు తొలిసోపానము కాగలదు ఈగ్రంథమును పఠించినవారు ఆయా మతముల మూల గ్రంథముల అవగాహనకై ఉత్సాహపరగలరు. అవగాహన అట్టి జిజ్ఞాసను రేకెత్తించి అస్తిక్యమును శ్రద్ధను కలిగించితీరును. అట్టి గ్రంథమునకు కలిగిన ఒకేలోపము తెక్కుకుమీరిన అత్యుక్తులు. పునర్ముద్రణమున అట్టిలోపము సవరించబడుగాక.

మణిమంజీరాలు

మణిమంజీరాలు కథల సంపుటిగా చిరుపొత్తైన 164 పుటలుగల పుస్తకం మచిలీపట్నంలోని శ్రీముఖ పబ్లికేషన్సువారి ప్రచురణయిది. దీని సంకలనకర్త శ్రీ కె. ఆర్. కె. మోహన్. మూల్యం రూ. 2-50వ పైచిలు ప్రాప్తిస్థానం శ్రీముఖ పబ్లికేషన్స్ కొత్తపేట మచిలీపట్నం-1.

ఈకథల సంపుటిలో పేర్కొన్న కథయితలు రచించిన ఒక్కొక్కరి 10 కథలు వున్నవి, వాటిపేర్లు యివి. మమత, మధు, మాపావ, రెండు గొంతులు. కాంధర్వాలు కరాజితుడు, పరిష్కారం. కథలన్నిటికు సంక్షిప్తంగా సాగినవి వీటిలో చెప్పుకోతగ్గ కథలవి. "మమత" కథలోని "నారాయణరావు" పాత్రలో పంచాయితీ లోకానికి చెందేవారి మనస్తత్వం చక్కగా చిత్రించబడినది. "మాపావ" కథలోని "రమాదేవి" పొందిన అనుభవాల ద్వారా సంసారపక్షులు కాకాలని యిల్లాండ్ల మనోభావాలు వాటి పరిణామాలు కండ్లకు కట్టినట్లు గోచరిస్తాయి. భూతద్దం లోంచి కథలోని "నీలాచలం"లో ప్రతిపరిణామమునకు గురించి చెడుగా ఆలోచించి అర్థంలేని అనుమానాలతో నత మతమయ్యే వ్యక్తుల తీరుతెన్నులు బింబప్రతిబింబాలు మాదిరి గోచరిస్తాయి. కాంధర్వాలు కథలోని ప్రేమకన్నా పెంచిన ప్రేమ దొడ్డదన్న ఆర్యోక్తి స్ఫురణకొస్తుంది. ఈ కథలో చిత్రించబడ్డ (లాయర్ గారి పతిమణి) కాంతమ్మ- కామమూర్తి (ప్రైవేటు మేష్టారు)లమధ్య యేర్పడ్డ తల్లికొడుకుల అనుబంధాలు అధ్యాయత పాఠకుని తన్మయుని చేస్తాయనటంలో సందేహంలేదు. ఇక మిగిలిన కథలలో పరిష్కారం కథలోని పని మనిషి వెంకాయి పాత్రి కథకు జీవంపోసింది. కాంధర్వాలులోని కాతమ్మ ప్రేమకన్నా యీ కథలోని వెంకాయి మాతృత్వం పరాకాష్ఠ నందుకొన్నదని అంచనా వేయవచ్చు. రెండు గొంతుకలు కథలోని తహసిల్దార్ పాత్రలో అధికారులు తమ సన్నిహితులతో వున్నవారి పట్ల చేసే సహకారగుణములు, పై అంతస్తు వారి యెదుట చూపే వినయ విధేయతలు ఇట్లో పులిమాదిరి బయట పిల్లిలా వ్యవహరించేవారి వింత మనస్తత్వాలు చిత్రించబడినాయి.

కాగితపు పడవ, పరాజితుడు కథలలోని పాత్రలవేరైనా వాటిలక్ష్యాలు ఒక్కటేనన్న భావం కలుగుతుంది. తెగుతనం సాహసం మృగ్యమైన వ్యక్తులవాటి యీరెండు కథలలో ప్రోత్సహకమవుతాయి. "ఉపోదయం" కథలోని అందుడుగా చిత్రించబడ్డవని, (దృష్టి పడ్డేముందు తల్వాతను) పొందిన అనుభూతులు వర్ణనాతీతం మణిమంజీరాలు కథల సంపుటిలోవున్న కథలలో ఉపోదయం కథావస్తువు పాఠకుల హృదయాలను ఆకర్షించగల దనుటలో సందేహంలేదు. మధు కథలో యవ్వనంలో ప్రేమికుల తొందరపాటువల్ల జరిగే పరిణామాలు ఫలితాలు అందలందేలుగా వర్ణించబడ్డాయి.

ఈపుస్తక ముఖచిత్రంకూడ పరుగు పరిచయించినదన్న అభిప్రాయలకు కలుగకమానదు.

చైనాసుర (రూపకం)

రచ :-జాతీయ కవి ప్రవర్తి శ్రీ దాసరాజు పురిదరీ అమదు. ప్రచురణ-స్వరాజ్య సోపాన మండలి గుంటూరు 3 వెల 3) న పైసె. ప్రతులకు గ్రంథకర్త, స్వరాజ్య సోపాన నిలయం అరండల్ పేట 3వ లైను గుంటూరు-2

"చైనాసుర" ప్రచారానికి పుద్దేశించబడ్డ రూపకం దీనిలోని కథావస్తువు చైనా దురాక్రమణ చర్యలకు సంబంధించినది. చైనీయుల చిత్త ప్రవృత్తులు, చైనాధినేతల దృక్పథం చక్కగా చిత్రించబడినది. ఇందాదీనిలో భారత (దేశ) సంస్కృతి, హిందూగిరికున్న ప్రాముఖ్యము ప్రస్ఫుటం చేయబడ్డాయి. వీటితోపాటు ఆదిత్య హృదయంకూడ జోడించబడినది. తెలుగులో ఇదు పారాయణ చేసుకొనుటకు వీలుగా దీనిభావం పద్య రూపంలో ప్రకటించటం గమనార్హం.

++

కమ్యూనిస్టు డిటెన్యూ హెబియస్ కార్పస్ దరఖాస్తు త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

భారత రక్షణ నిబంధనల క్రింద తనను డిటెన్షన్‌ను ఛాలెంజ్ చేస్తూ త్రిపురా కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ మోహన్ చౌదరి పెట్టుకున్న హెబియస్ కార్పస్ దరఖాస్తును సుప్రీంకోర్టు వేడు త్రోసిపుచ్చింది.

అవాంతర పరిస్థితిలో రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం రాజ్యాంగములో



ఆటలు: 2-0, 6-0, 9-45.

వ్యక్తిగతమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంబంధించి 21, 22 నిబంధనలు రద్దు పరచబడినందున దాని గురించి దరఖాస్తు పెట్టుకొనే హక్కు 22వ నిబంధన ప్రకారము దరఖాస్తుదారుకు లేదని ప్రభుత్వము తెల్పగ ఉత్కంఠరాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినది.

చైనా ఆక్రమణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేరంపై దరఖాస్తుదారుడు ప్రభుత్వము గత నవంబరు 25వ తేదీ అరెస్టుచేసి నిర్బంధించింది.

నేటి రాత్రి
పుష్ప పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(షష్టుకుక్ లంగ్)



జా. జీవాలాయ్, ప్రదీప్‌కుమార్, రహమాన్, జీవన్, వీణ, జాబీన్, మీనాముంతాజ్, హెలెన్.

దర్శకత్వం: సాదిక్. సంగీతం: రోషన్.
పాటలు: సాహిర్.
ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 8-15, 6-30, 9-30.
మరియు స్టేటు- బారంగాబాద్
—విజయ రిలీజ్.



ప్యాలస్- హైదరాబాద్
ఆటలు: 6-30, 6-30, 9-30.
అజంతా- సికింద్రాబాద్
ఆటలు: 6.30 మరియు 9.30
నిర్మాత: ఎస్. ఎస్. వాసన్
దర్శకత్వం: కిషోర్ సాహు
పాటలు: పి. సి. సరిగమ: రవి
ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా నడుస్తున్నది.

'V' చిహ్నాలు

మీ విజయ కాంక్షకు సంకేతం "V" చిహ్నం.

ఎల్లప్పుడూ ఒకటి ధరించండి

వెల ఒక రూపాయి మాత్రమే.

జిల్లాలలో కలెక్టర్లూ, జంటనగరాలలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ వీటి విక్రయానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

స. పౌ. సం. శా. ఆం. ప్ర.

శివ సంయుక్త వారం:
చిత్రాలయా సమర్పించు శ్రీధర్స్ వారి:
దిల్ ఏక్ మందిర్
నా: మీనాకుమారి, రాజేంద్రకుమార్, రాజ్‌కుమార్, మహమూద్, మళాళోక్.
కథ, దర్శకత్వం: శ్రీధర్ (పెళ్ళికానుక ఫేమ్)
సంగీతం: శంకర్ - జైకిషన్
సౌరంగ్ హైదరాబాద్ & స్వీరజైక్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
— చిత్రలోక్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ కాండ్రాక్టు నోటీస్

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరయిన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు స్వీకరించాలి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెడక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	అగ్రిమెంట్ అయిన ధనం మొత్తము	కాండ్రాక్టు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధనమొత్తము	పనిపూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రి ములధర అమ్ము కపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకం తేది
1.	నల్లగొండ జిల్లాలో భోనగిరి చిట్యాల రోడ్డుపై మైలు 1/0 నుండి 18/0 వరకు బ్లేక్ టాపింగ్ పనిచేయడము.	పూర్తి కంట్రాక్టు	రు. 8455/-	రు. 8455/-	15-8-64	రు. 12.24	16-5-68	1-5-68 నుండి 14-5-68
2.	నల్లగొండ జిల్లాలో మిరియాలగూడెము కోదాడు రోడ్డుపై మైలు 80/0 నుండి 80/0 వరకు బ్లేక్ టాపింగ్ పని చేయడము	..	2960/-	2960/-	..	11.22	..	
3.	నల్లగొండ జిల్లాలో జనగామ సూర్యాపేట రోడ్డుపై మైలు 28/0 నుండి 28/5 వరకు పీలు కోటింగు పనిచేయడము.	..	2720/-	2720/-	..	11.22	..	..

ప్లానులు, స్పెసిఫికేషన్లతోసహా పెరిగిన పత్రములు దిగువ పంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్ముకము పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పైప్రాయబడిన తేదీలలో ఆఫీసు పనివేయు ప రోజులైనా ఉదయం 10-30 గంటలనుంచి సాయంత్రము 5 గంటలవరకు పొందవచ్చును.

ఎం. రంగస్వామి
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
మెడక్ సర్కి

గోలకొండ పత్రిక
చందా వేళ్లు
సంవత్సరమునకు ... రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ... రు. 14/-
మూడు నెలలకు ... రు. 7/-
ఒక నెలకు 7 పయా పైసలు.
మూడు కిలోలకు తక్కువ బరువు చందా పంపుకొనబడును.
మేనేజరు.

19-4-63 శుక్రవారం మధ్యాహ్నం 11-45కు
రాయల్‌లో విడుదల
కాల్పనికమైన సంగీతమయ చిత్రం
నటనశ్రేష్ఠుడు శశికపూర్ తన నటబాలాతుర్యమును అద్భుతముగా నిర్వహించిన మహోజ్వల చిత్రం
వి. డి. కపూర్ సమర్పణ
ఏదిల్ కిస్కా దూఁ
శా॥ శశికపూర్, రాగిణి, జయశ్రీగార్డుల్, తీవన్, అయ్యర్, అగ. దర్శకత్వం: కె. మిశ్రా సంగీతం: ఎస్‌ఎస్ ఖురేషి
సంబంధ
రాయల్ & మినర్వా
హైదరాబాద్ నిజాంబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-45, 3-00, 6-15, 9-30.
శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
—మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

నేడు 2 ఆటలు: సా॥ 6-30 9-00 గం.
కడుపుబ్బ నవ్వించు అత్యుత్తమ వినోద ప్రదర్శన
ప్రపంచఖ్యాతిగాంచిన అమెరికన్ ఐంద్రజాలికుడు
జాన్ కల్వర్ట్
(JOHN CALVERT)

అందమైన బాలికలచే ఆకర్షణీయమైన సర్కస్ ఫీట్స్‌గలవు.
విశ్రాంతిలేకుండా 2 1/2 గం॥ స్టేజిపై నిర్వహించబడును.
తగ్గింపు రేట్లు: రు. 1/- 2/- 3/- 5/-ల పైన
రవీంద్రభారతి (నేషనల్ థియేటర్)
పబ్లిక్ గార్డెన్ వద్ద, హైదరాబాద్
హైదరాబాద్ ఎడ్యుకేషన్ సొసైటి నిర్వహణ.

Edited printed and published by Sri Narahari Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)

లేఖావళి

సంస్కృత పండితుల దుస్థితి

ఆర్యా!

నేడు మన భారత దేశము నెహ్రూగారి పరిపాలకుని నేతృత్వమున భారత పరిపాలనందు పైనా ముమ్మరునిచే దురాక్రమణ జరుపబడి ప్రపంచ ఆకట్ట విధానమునకు అటు తగు రీతి కాల్పనికమును నడుపుచుచే ఇటు వ్యవసాయ రంగమున్నతేమి- ఉత్పత్తి విధాన మందేమి. విద్యా సంస్థలయందేమి. ఒకటేమి. అన్నిరంగములో ప్రభుత్వము- పూర్ణముగా శ్రద్ధతోనుపీనుకొని సమితులద్వారా పర్యతోభద్రముగా అభివృద్ధి కార్యక్రమము సాధించినది. అందులో విశేషించి మన ఆంధ్ర రాష్ట్రము. ఇతోధికముగా పాల్గొనినదనుట అతిశయోక్తి కానేరదు. మన భారత భూమి ఆర్షభూమి అని పైగేతి పాడుదులలో చెప్పబడుటమేకాక. అన్ని దేశములలో ప్రసిద్ధిగాంచినది కూడామా. ఆర్ష భూమియనగా యీ భారత భూమియందు. ఋషులు పరా నివసించి పవిత్రములగు వేదములనుపఠించుచూ తమ దివ్యములగు. తపస్సమాధి నిష్ఠలను నిర్మించ చేమలోనిన పవిత్రమగు భూమిసమస్త కాలకుమాతృకయగు సంస్కృత భాషలో వారు గ్రంథములు రచించిరి. వేదములు, వేదాంగములు అర్థశాస్త్రము ఆయుర్వేదము వాత్సయము శిల్పము సంగీతము మొదలగు సమస్త శాస్త్రములు సంస్కృతభాషలోనే రచించబడినవి. అతి విశిష్టమగు అర్థపాక్యము శుద్ధత ఆ భాషయందున్నవి. భారత దేశమందు పూర్వము నుండి దేశీయ భాషాసంబంధిదాయాదు సారము ఇతర భాషలకు గౌరవ మీయబడినను అన్ని భాషలకుంటె సంస్కృత భాషకే ముఖ్యస్థాన మీయ బడినదను విషయము పరిశోధకులగు పండితులకు తెలిసిన విషయమే. మన ప్రభుత్వము పలువిధములకు ప్రాధాన్యమిచ్చి సక్రమముగా పాలించుచున్నదనూ సంస్కృత విద్యయనిన ఆసక్తులనినముం భావము మహిమచుచున్నట్లున్నది. కొన్ని సంస్కృత విద్యా సంస్థలకు ప్రభుత్వం సహాయ మొసగుట లేదా యనిన అవి బానుమాత్రములుగా నున్నవి వాటిని సరిగా ఆదుకునువారు లేరు. వాటిమొర వినువారులేరు. ఆ విద్యా సంస్థలలో పనిచేయు పండితులకు సకాలమునకు సరియైన భృతులు లేవు.

యిక యీ తెలంగాణములో (దిగ్గజాన్సిలీ ఎ జూకేషన్ ఆఫ్ సంస్కృత) సంస్థ ఒకటి నెలకొల్పబడి ఆయా ఆచార్యులు కొన్ని సంస్కృత విద్యా సంస్థలు స్థాపించబడి ఆరంభ శూరత్వముగా ఒకటిరెండు సరవత్సరములు. నడుపబడినవి- కాని ఆసంస్థ ఇప్పుడు మూలపడినట్లైనది ఆ సంబంధములగు విద్యా సంస్థలన్ని యు కూలబడినవి. ఇక ప్రభుత్వము ఇతర విద్యా సంస్థలతో పాటు ఈ సంస్కృత విద్యా సంస్థలను పూర్తిగా గుర్తించి- ప్రాధాన్యం యివ్వకపోవటమునే విధిగా సంస్కృత విద్యనభ్యసించతగినవారు కూడా సంస్కృత విద్య నువదిలి ఇతర విద్యనభ్యసించుచున్నారు- ఇట్టివారి సంస్కృత విద్యనభ్యసించుచారు లేవంరున అవిద్య అడుగంటడము తథ్యము కావున ప్రభుత్వము సంస్కృతవిద్య ఆమూల్యతనుగుర్తించి ఇతర విద్యా సంస్థలతో పాటు యీ సంస్కృత విద్యాసంస్థలకు ప్రాధాన్యమిచ్చి పోషించ గలదని ప్రార్థన- సంస్కృతంలో వ్యాకరణాది శాస్త్రముల పాఠించిన పద్ధతిలో కృషి చేసి చదివిన పండితులెందరో మన దేశమందు న్నారు. అందులో విరివిగా మన తెలంగాణమందున్నారు- వారి పద్ధ యెలాంటి పరీక్షా పట్టములులేవు చాలా దీన స్థితిలో మంది కాలుంచి కాలమును వడుపుకొనుటకే చాలా కష్టపడుచున్నారు- వారు చదివిన చదువు నిష్ప్రయోజనమై అడుగువారు లేనప్పుడు వారేమి చేయగలరు కావున నిరుద్యోగులయి యున్న యీ పండితులైన ప్రభుత్వముదయచేసి వారి నిరుద్యోగ సమస్యను నిర్మూలించగలందులకై మనవి చేసుకొనుచున్నారు-

ఇట్లు
శేషం నరహరి శాస్త్రులు
సంస్కృత పండితుడు

సాయుధబలాల వాత్తలు:

అధికారోత్పత్తి

ఆధునిక యుగంలో యుద్ధంఅంటే కేవలం సైనికుల మధ్య పోరాటమే కాదు. కర్మాగారములలోను వ్యవసాయ రంగంలోనుకూడ అధికోత్పత్తికి విశేష కృషి అత్యవసరం. ఈ విషయం అనేకమార్లు రుజువయినది. 1776 లో యూరపు ఫ్రెడరిక్ చక్రవర్తి ప్రోత్సహించిన పోరాటము సైనికులు జీవించే అంగాలా దుంపల కరువువల్ల ఆగిపోవలసివచ్చింది.

రైతాంగ దీర్ఘ పోరాటం తప్పని పరిస్థితులవలన గమన, మన జవానుల పోషణకొరకుంటా, ప్రజలందరికి సమృద్ధిగా పుష్కలమగు తిండి సమకూర్చి కృషిచేయుట మన ముఖ్య కర్తవ్యమైనది. అట్లు తగినంతగా పంటలు పండించుట మన వ్యవసాయదారుల చేతిలో పని, ఈ పరిస్థితులో, సైనిక సిబ్బంది యాజమాన్యముక్రింద పెరవేర్చుకుంటే "అధికారోత్పత్తి" ఉద్యమం సంతృప్తికరంగా నున్నది. సమాజ నిర్మాణ పథకము లున్ను. విస్తరణ కార్యక్రమాలు ఈ అధికారోత్పత్తికి సహాయపడుచున్నవి.

ఆయుధ సామాగ్రి

ఆహారం కరువుతో మన జవాన్లకు కావలసినది ఆయుధ సామగ్రి ఇందు నిమిత్తమై ఆయుధముల తయారీకే పని కర్మాగారములు కృషిచేయుచున్నవి. ఈ ఆయుధ ఉత్పత్తి రూ. 65 కోట్లకునించి విలువగల సామగ్రిని తయారుచేయుచున్నవి. పరిస్థితి అనుకూలంగానున్న అభివృద్ధి పథకముల క్రింద ఈ ఫ్యాక్టరీల ఉత్పత్తి అధ్యాయకు మిరిచుతుంది. ఈ కర్మాగారాలలో రోజుకు మూడు షిఫ్టులమీద పూర్తిగా పనిజరుగుతుంది. ముందు నుంచి ఉపయోగించే ఆధునిక సైనిక ఆయుధములు ఉత్పత్తి విషయంలో స్వదేశం సమృద్ధికి అంతవాలు కేయబడినవి. కొన్ని సంవత్సరములనుండి ఆయుధ కర్మాగారాల ఉత్పత్తి చాలా పెరిగినది. 1957 సంవత్సరంలో రు 18 కోట్లు విలువనుండి 1962 కు రూ. 41.46 కోట్ల విలువగల ఆయుధముల ఉత్పత్తి పెరిగినది. గత మూడు వార్షిక సంవత్సరములలో రూ. 29 కోట్ల వ్యయంతో కొన్ని కొత్త పథకములు, కొన్ని అభివృద్ధి పథకములు తయారుచెయ్యబడినవి. ప్రత్యేకం ఆయుధాలు తయారుచేయుటకు పని ప్రారంభమైనది. కర్మాగారాలలో ఎక్కువ ఉత్పత్తిగల ఉపకరణములు నన్నిటిని పూర్తిగా ఉపయోగించుటకల్లి తయారయే ఆయుధ సామగ్రి విలువ పెరిగింది.

సైనిక సిబ్బంది పెరుగుదల సాధన సంపత్తికి తగినట్లుగా సైనిక బలంకూడ అభివృద్ధిచెందుతూవచ్చింది. సైనికుల రేర్చుకొనుటలోను, రిజర్వు నిల్వంది పెంపొందించుటలోను అభివృద్ధి సాధించబడమైనది. కొద్ది కాలంలోనే కావలసినంత సైనిక అధికారులను రేర్చుకునే నిమిత్తం అత్యవసర కమీషన్లు మంజూరుచేయబడుచున్నవి. ఈ కమీషన్లు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాంతీయ సైనిక దళాలవారికికూడ ఇవ్వబడుచున్నవి. అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం ప్రత్యేకం ఉన్నతాధికారంతోమన్న ఉద్యోగుల సంఖ్య పెంచబడింది.

కంపెనీ శాసన వ్యవహారాలు

ఆంధ్రప్రదేశ్‌లో మార్చినెల పరిస్థితి

హైదరాబాద్ ఏప్రిల్ 16

1963 మార్చినెలలో రూ 30,000ల అనుమతించిన మూలధనముతో ఒక ప్రయివేటు కంపెనీ రిజిస్టరు చేయబడింది వరిచేయడం మానివేసిన కారణముగా ఉస్టరన్ పెయింట్ఏఫ్ కంపెనీ లిమిటెడ్ అనే ఒకపబ్లిక్ కంపెనీ పేరు, మరో అయిదు ప్రయివేటు కంపెనీలపేర్లు రిజిస్టరులో కొట్టివేయబడినాయి. ఓరియంటల్ సాల్ట్ కంపెనీ 1907, వరంగల్ కమర్షియల్ కంపెనీ లిమిటెడ్, నిజాంప్రాంతీయ చెందిన కొంతాయి సైకిల్, మోటార్ ఏజెన్సీఅనే మూడు పబ్లిక్ కంపెనీలు శాంతిముగా రద్దు అయినాయి.

ఆయవ్యయపట్టిక, వార్షిక నివేదిక బాటూ అర్హతకు సంబంధించిన దిక్కలేమను, అకౌంటు వివరణలు రిజిస్ట్రారు కు అందచేయనందుకుగాను ఏడు కంపెనీలు, వాటి డైరెక్టర్లు లేదా లిక్విడేటరులపై కోర్టులో పదిపిర్యాదులు దాఖలు చేయబడినాయి లయస్యయపట్టిక రిజిస్ట్రారుకు అందచేయనందుకుగాను రెండు కంపెనీలు వాటి డైరెక్టర్లపై కోర్టులో దావాలు వేయబడిన పిర్యాదుల విషయములో తీర్పువెల్లడం జరిగింది. ఈ పైకేసులలో మొత్తం రూ 1050 ల వరకు జరిమానా విధించబడింది.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం (1950) ప్రకార 1962 డిసెంబరు 31 వ తేదీన 195మందిప్రజలు నిర్బంధంలో వున్నారు.

వివరాలిచ్చినవి:- పశ్చిమ బెంగాలులో 19 మంది, మహారాష్ట్రలోనలుగురు, అస్సాంలో ఒకరు.

ప్రధాని నెహ్రూతో కమ్యూనిస్టు నాయకుల భేటి

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు ఎస్. ఎ. డాంగే, భూపేశ్ గుప్త, నంబూద్రిపాడ్, గోపాలన్, రమేశ్ తండ్రి నేడు ప్రధాని నెహ్రూగారు కలసి మన్నలవిధానం కారకమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి ఉపన్యాసమోపించిన తీర్మాన ప్రతిని అందచేశారు.

గుర్గాంలోని సమాజ వికాసబ్లాకులు

థాయిలాండ్ విదేశాంగమంత్రి సందర్శన

గుర్గాం, ఏప్రిల్ 16

భారతదేశంలో గ్రామాలు త్వరగా అభివృద్ధి చెందుకున్నందుకు తన కు సంతోషముగా వుందనీ, థాయిలాండ్ విదేశాంగమంత్రి శ్రీ థనాట్ ఖోమన్ ఈరోజున యిక్కడ చెప్పాడు ఇప్పుడు పునరుద్ధరించబడిన పంచాయతీ పద్ధతి పట్టు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ వాయకత్వంక్రింద ప్రభుత్వం భారతీయ సమకూర్చుతున్న వాయకత్వమే అందుకు కారణమని ఆయనన్నారు.

గుర్గాం సమాజ వికాసబ్లాకులోని సమాన్‌పూర్ గ్రామాన్ని ఆయన సందర్శించిన సందర్భంలో అక్కడ జరిగిన అభ్యర్థనతలో పదుర్పించబడిన స్వాగతప్రసంగానికి సమాధానంచెప్పుతూ శ్రీ ఖోమన్ ఈ మాటలు చెప్పారు.

సమాజ వికాసం, సహకార మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ వి. ఎస్. మూర్తి థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి అక్కడ వాటి సంగతి తెలిసి చూపారు.

ఇండియాలో 174 వేల డాలర్లు

న్యూయార్క్, ఏప్రిల్ 16

అభివృద్ధి చెందుతున్న దేశాలకు తమకు ఫోర్డుఫౌండేషన్ సంస్థ ఇచ్చిన గ్రాంటులో 174 వేల డాలర్ల గ్రాంటు భారత పరిశోధన కార్యక్రమాలకు లభిస్తాయి పాకిస్తాన్‌కు ఫోర్డు సంస్థ గ్రాంట్లమీద 1832 వేల డాలర్లు లభించాలవు-

భారత దేశానికి లభించే ద్రవ్యంలో అలహాబాద్ వ్యవసాయ పరిశోధన సంస్థకు 695 వందల డాలర్లు న్యూఢిల్లీలోని అమెరికన్ ఇంటర్ నేషనల్ స్కూలుకు 50 వేల డాలర్లు ప్రపంచ వ్యవహారాల జాతీయ సమితికి 75 వేల డాలర్లు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్‌కు అమోనియం సల్ఫేటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

పర్టిలియా పరిశ్రమ ఉత్పత్తిదారులకు వర్తమాన సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు 12 వేల టన్నుల అమోనియం సల్ఫేటు ప్రత్యేకతతో అలాటి చేయబడినదని నేడు లోకసభలో వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ తెలిపారు.

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము
(1) గోవిందరామాయణము పితాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 179 పేజీలు) } రూ. 8 మాత్రమే
(2) గోవిందరామాయణము పితాపియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే
భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెనీ హంగర్- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00
కీ॥శే॥ కురుగంటి సీతారామయ్యగారి ప్రచురణలు.
(1) కురుగంటి కథావళి రూ. 1-50
(2) పద్దర్శనములు రూ. 1-00
(3) కురుగంటి వ్యాస లహరి రూ. 2-50
చైతన్యవంతమైన మహాయుద్ధంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం
శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00
మేనేజరు,
గోలకొండ పత్రిక
అబిడ్స్ రోడ్, హైదరాబాద్

తారలతో మరొక రాత్రి
17-5-1963 నాడు
ఫతేమైదాన్
(హైదరాబాద్)లో జరిగే
వైరైటీ కార్యక్రమమందు తెలుగు ఫిలిం తారలు పాల్గొంటారు. జాతీయ రక్షణ నిధికై ఇట్టి కార్యక్రమమే విజయవాడలోను మరోచోట నిర్వహింపబడుతుంది.
వివరములకై వేచిఉండండి.
(డి. ఐ. పి. ఆర్. ఎ. పి.)

నిర్మాత:
డి. మధుసూదనరావు బి. ఏ.
దర్శకుడు:
ఆదుర్తి సుబ్బారావు
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, ఇ. వి. సరోజ, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం, పద్మనాభం.

అన్నపూర్ణావారి
ఒడమ్మకున్న అమ్మాయిలు
సంయుక్త 4 వ వారం:
దీపక్ మహల్ & థియేటర్ అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
తప్పక చూడండి!
రమ్యమైన 2 వ వారం:
శ్రీనివాస్ వరంగల్ & పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్
—నవయుగ.